**ఇటలీ డిప్యూటీ ప్రధాన మంత్రి మరియు విదేశాంగ వ్యవహారాలు మరియు అంతర్జాతీయ సహకార శాఖ మంత్రి గౌరవనీయులైన శ్రీ ఆంటోనియో తజానీ పర్యటన**

డిసెంబర్ 11, 2025

ఇటలీ రిపబ్లిక్ యొక్క డిప్యూటీ ప్రధాన మంత్రి (DPM) మరియు విదేశీ వ్యవహారాలు మరియు అంతర్జాతీయ సహకార శాఖ మంత్రి (FM) శ్రీ ఆంటోనియో తజానీ 10-11 డిసెంబర్ 2025 తేదీలలో భారతదేశాన్ని సందర్శించారు. DPM తజానీతో పాటు ఇటలీ నుండి వచ్చిన 50- మంది ప్రముఖ సభ్యుల వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంది. ఇది ఈ సంవత్సరంలో ఆయన భారతదేశానికి నిర్వహించిన రెండవ పర్యటన. ఆయన ఇంతకు ముందు ఏప్రిల్ 2025 లో భారతదేశాన్ని సందర్శించారు, ఆ సమయంలో, భారతదేశం-ఇటలీ ప్రారంభ వ్యాపార, సైన్స్ మరియు టెక్నాలజీ ఫోరం నిర్వహించబడింది.

2. నవంబర్ 2025 లో జోహానెస్‌బర్గ్‌లో నిర్వహించబడిన G20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు గౌరవనీయురాలైన శ్రీ జార్జియా మెలోని, మంత్రి మండలి అధ్యక్షురాలు, ఇటాలియన్ రిపబ్లిక్ మధ్య జరిగిన సమావేశానికి కొనసాగింపుగా DPM & FM తజానీ పర్యటన నిర్వహించబడింది.

3. తన పర్యటనలో భాగంగా, DPM & FM తజానీ ప్రధానమంత్రితో భేటీ అయ్యారు మరియు విదేశాంగ వ్యవహారాల మంత్రి, వాణిజ్య మరియు పరిశ్రమ శాఖ మంత్రి మరియు జాతీయ భద్రతా సలహాదారుతో కుడా భేటీ అయ్యారు. ప్రధాని మోదీ ప్రధాని మెలోనీకి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు భారతదేశం-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశలో కొనసాగడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

4. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఢిల్లీలో DPM & FM తజానీతో ప్రతినిధి స్థాయి చర్చలను నిర్వహించారు మరియు ద్వైపాక్షిక సహకారం యొక్క అన్ని అంశాల గురించి చర్చించారు. వారు జాయింట్ స్ట్రాటెజిక్ యాక్షన్ ప్లాన్ (JSAP) 2025-29 పురోగతి పై, ముఖ్యంగా వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థ, రక్షణ మరియు భద్రత, ఉగ్రవాద నిరోధం, అంతరిక్షం, సైన్స్ & టెక్నాలజీ, ఆవిష్కరణ, పునరుత్పాదక ఇంధనం, విద్య మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాలతో సహా వివిధ రంగాలలోని

పురోగతి పై సంతృప్తిని వ్యక్తం చేశారు. తీవ్రవాదాన్ని సమగ్రమైన మరియు స్థిరమైన పద్ధతిలో ఎదుర్కోవడం పై వారి ఉమ్మడి నిబద్ధతకు అనుగుణంగా భారతదేశం-ఇటలీ సంయుక్త ఉగ్రవాద నిధుల వ్యతిరేకతా కార్యక్రమాన్ని త్వరగా అమలు చేసేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదం పై జీరో టాలరెన్స్ విధానాన్ని భారతదేశం పునరుద్ఘాటించింది. సముద్ర రంగంలో భద్రత, రక్షణ మరియు అభివృద్ధి కోసం సహకారాన్ని పెంపొందించడానికి నౌక సంబంధ భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేయడం కొరకు ఇరు పక్షాలు పనిచేస్తున్నాయి. విదేశీ వ్యవహారాల మంత్రి మరియు DPM & FM తజానీ, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో నైపుణ్యాభివృద్ధి మరియు మొబిలిటీలో సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కూడా ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్, ఉక్రెయిన్, పశ్చిమ ఆసియా / మధ్యప్రాచ్య మరియు పరస్పర ఆసక్తి ఉన్న ఇతర ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలకు సంబంధించిన కీలక పరిణామాల పై కుడా వారు చర్చించారు.

5. జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్‌తో DPM & FM తజానీ నిర్వహించిన సమావేశం భద్రతా సహకారం మరియు కీలక ప్రాంతీయ మరియు ప్రపంచ అభివృద్ధుల పై దృష్టి సారించింది. భారతదేశం మధ్య ప్రాచ్య ఐరోపా ఆర్థిక కారిడార్ (IMEEC) ను ముందుకు తీసుకెళ్లడానికి తమ నిబద్ధతను ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి.

6. వాణిజ్య మరియు పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ 11 డిసెంబర్ తేదీన ముంబైలో DPM & FM తజానీతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు మరియు ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడిని వృద్ధి చేయడానికి మరియు వైవిధ్యపరచడానికి గల మార్గాల గురించి చర్చించారు. భారతదేశం-ఇటలీ బిజినెస్ ఫోరమ్‌కు కూడా వారు అధ్యక్షత వహించారు. ఈ పర్యటన సమయంలో, ఆటోమోటివ్, వ్యర్థాల నుండి శక్తి మరియు పునరుత్పాదక శక్తి, క్రీడల సాంకేతికతలు, అగ్రి-ఫుడ్ మరియు అనుసంధానత రంగాలలో అనేక వ్యాపార రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఇరువురు మంత్రులు భారతీయ యునికార్న్‌లను కూడా కలుసుకున్నారు మరియు భారతదేశం-ఇటలీ ఆవిష్కార చొరవ పై  చర్చించారు.

7. క్రమం తప్పని ఉన్నత స్థాయి సమావేశాలు, మంత్రిత్వ సంభాషణలు మరియు ప్రైవేట్ రంగ స్థాయిలో పెరుగుతున్న పరస్పర చర్యలతో భారతదేశం-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశలో

కొనసాగుతున్నాయి, ఇవి భారతదేశం-ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసి విభిన్నతను అందించాయి.

న్యూఢిల్లీ

డిసెంబర్ 11, 2025